FORM B

PUBLIC ANNOUNCEMENT

(Regulation 12 of the Insolvency and Bankruptcy Board of India (Liquidation Process)Regulations, 2016)

FOR THE ATTENTION OF THE STAKEHOLDERS OF SNEHA ENGINEERING EQUIPMENT PRIVATE LIMITED [*Name of Corporate Debtor*]

Sl.No.	PARTICULARS	DETAILS
1.	Nameofcorporatedebtor	Sneha Engineering Equipment Private Limited
2.	Dateofincorporationof corporatedebtor	07/10/1994
3.	Authorityunderwhichcorporatedebtorisincorporated/registered	RoC-Hyderabad
4.	Corporate Identity No. / Limited Liability Identification No.ofcorporate debtor	U74120TG1994PTC018497
5.	Address of the registered office and principal office (if any) ofcorporatedebtor	D-12, Phase IV, IDA, Jeedimetla, Hyderabad TG 500055 IN
6.	Dateofclosureof InsolvencyResolutionProcess	07.09.2021
7.	Liquidationcommencementdateofcorporatedebtor	08.09.2021 (Order received through e-mail on 20.09.2021)
8.	Name and registration number of the insolvency professionalactingas liquidator	PVB Sudhakararao IBBI/IPA-002/IP-N00795/2019-2020/12547
9	Address and e-mail of the liquidator as registered with the Board	8-3-677/8, Divya Collections, 2nd Floor,near Ganapathi Complex, SKD Nagar, Yellareddyguda, Hyderabad 500 073 Mobile :+91 9790984918 Pasalasudhakar3@gmail.com
10	Address and e-mail to be used for correspondence with theliquidator	8-3-677/8, Divya Collections, 2nd Floor,near Ganapathi Complex, SKD Nagar, Yellareddyguda, Hyderabad 500 073 Mobile : +91 9790984918 Pasalasudhakar3@gmail.com
11.	Lastdateforsubmissionofclaims	19.10.2021

Notice is hereby given that the National Company Law Tribunal, Hyderabad Bench I, Hyderabad has orderedthe commencement of liquidation of the SNEHA ENGINEERING EQUIPMENT PRIVATE LIMITEDon 08.09.2021.

ThestakeholdersofSNEHA ENGINEERING EQUIPMENT PRIVATE LIMITEDare herebycalleduponto submit theirclaimswithproof onorbefore19.10.2021 to theliquidatorattheaddress mentioned against itemNo.10.

The financial creditors shall submit their claims with proof by electronic means only. All othercreditorsmay submit the claims with theproof in person,by post orby electronicmeans.

Submission of false or misleading proof of claims shall attract penalties.

P.V.B Sudhakarara

P.V.B. Sudhakararao Reg.No. IBBI/IPA-002/IP-N00795/2019-2020/12547 Insolvency Professional

PVB Sudhakararao
IBBI/IPA-002/IP-N00795/2019-2020/12547
Liquidator- Sneha Engineering Equipment Private Limited

Date : September, 21,2021
Place : Hyderabad

OCT-DEC QUARTER

India to resume export of surplus Covid vaccines

PRESS TRUST OF INDIA
New Delhi, September 20

INDIA WILL RESUME export of surplus Covid-19 vaccines in the fourth quarter of 2021 under the 'Vaccine Maitri' programme and to meet its commitment to the COVAX global pool, but vaccinating its own citizens remains the topmost priority of the government, health minister Mansukh Mandaviya said on Monday.

Addressing the media, the minister said the government will receive over 30 crore doses of Covid-19 vaccines in October and over 100 crore doses in the next three months. He also said that cumulative doses administered so far across the country have crossed 81 crore and the last 10 crore doses were administered in only 11 days.

Asserting that vaccination of our own citizens remains the government's topmost priority, Mandaviya said the export of surplus vaccines would begin in the next quarter (October-December) under the Vaccine Maitri programme and in order to fulfil the commitment of India towards COVAX.

This is in line with our motto of 'Vasudhaiva Kutumbakam', he said. He said that the surplus supply of vaccines will be used to fulfil India's commitment towards the world for the collective fight against Covid-19.

COVAX is co-led by Gavi, the Coalition for Epidemic Preparedness Innovations (CEPI) and WHO. Highlighting the importance of indigenous research and production of Covid vaccines in India, he said that it is due to the relentless efforts and guidance of Prime Minister Narendra Modi that India was simultaneously undertaking research and production of Covid vaccines in such a big way.

India's vaccination drive has been a role model for the world and it is marching ahead with great speed, he said. Talking about the expected production and supply trends in the coming months, he said that more than 30 crore doses will be produced in October and more than 100 crores in the coming quarter.

India on Friday administered a record number of over 2.50 crore vaccine doses on the occasion of Prime Minister Narendra Modi's 71st birthday.

The daily Covid-19 vaccination in the country was over 1 crore on September 6, August 31 and August 27. India took 85 days to touch the 10-crore vaccination mark, 45 more days to cross the 20-crore mark and 29 more days to reach the 30-crore mark, according to the ministry.

The country took 24 days to reach 40 crore from 30 crore doses and then 20 more days to cross the 50-crore vaccination mark on August 6, it said. It took 19 more days to go past the 60-crore mark and took only 13 days to reach 70 crore from 60 crore on September 7, the ministry said.

Asset monetisation plan hinges on road assets: Crisil

PRESS TRUST OF INDIA
New Delhi, September 20

THE SUCCESS OF the Centre's recently announced national monetisation pipeline (NMP) plan hinges critically on road assets, rating agency Crisil said on Monday.

The agency also said that the state-owned National Highways Authority of India's asset pool can generate 15% of its potential funding needs over the next five fiscals.

Under the ambitious national asset monetisation plan, the government aims to generate ₹1.6 lakh crore by monetising 26,700 km of four-lane and above national highways.

"Monetisation of road assets holds the key here, as it accounts for 27% of the NMP in value terms," the rating agency said.

Crisil noted that the NHAI has greatly accelerated its pace of highway construction, from only 2,623 km in fiscal 2017 to 4,175 km in fiscal 2021.

"Successful monetisation of the roads pipeline of ₹1.6 lakh crore is critical, as it could potentially meet 15% of the NHAI's fund requirements over fiscal 2022 to 2026, compared with less than 5% over fiscal 2017-2021," it said.

Crisil said given the ambitious targets under Bharatmala and the construction of high-value expressways, along with higher repayment of borrowings, the NHAI's fund requirements are expected to double to ₹10 lakh crore over the next five years vis-a-vis the previous 5 years. "If these funding requirements are met, we estimate that the NHAI could construct 25,000 km of national highways over fiscal 2022-2026, compared with 17,228 km over fiscal 2017-2021," it added.

జలమండలిలో ఆరోగ్యభద్రత

- 5015 మంది ఉద్యోగులు, పెన్షనర్లకు హెల్త్ కార్డులు
- దేశవ్యాప్తంగా వెయ్యి ఆసుపత్రుల్లో వైద్యసేవలు
- ప్రతి ఏటా హెల్త్ ఇన్సూరెన్స్‌కు రూ. 6.78 కోట్లు చెల్లింపు
- ప్రగతి భవన్‌లో హెల్త్‌కార్డులు పంపిణీ చేసిన మంత్రి కెటిఆర్

మన తెలంగాణ/సిటీబ్యూరో: జలమండలి ఉద్యోగులకు ప్రభుత్వం తీపి కబురు అందించింది. గత కొన్ని రోజులుగా ఎదురుచూస్తున్న హెల్త్‌కార్డులకు మోక్షం లభించింది. ఉద్యోగుల సంఘాల నేతలు, ఎండి దానకిషోర్ చొరవతో మున్సిపల్ శాఖ మంత్రి కె.తారకరామరావు హెల్త్‌కార్డులను అందించారు. ఉద్యోగులు, పెన్షనర్లు ఆరోగ్యభద్రత కోసం హెల్త్ ఇన్సూరెన్స్ కల్పించింది. సోమవారం ప్రగతిభవన్‌లో మంత్రి కెటిఆర్ చేతుల మీదుగా వాటర్‌బోర్డు ఉద్యోగులు హెల్త్‌కార్డులను అందుకున్నారు. మొత్తం 3,609 మంది ఉద్యోగులు, 894 మంది పెన్షనర్లకు, ఫ్యామిలీ పెన్షన్లు అందుకుంటున్న 548 మంది, సుమారు 10వేలు మంది వారి కుటుంబ సభ్యులకు ఈ ఆరోగ్యబీమా వర్తించనుంది. దేశ వ్యాప్తంగా ఉన్న వెయ్యి ప్రముఖ ఆసుపత్రుల్లో ఇక నుంచి జలమండలి ఉద్యోగులు, పెన్షనర్లు, వారి కుటుంబ సభ్యులు రూ. 3లక్షల వరకు ఉచితంగా వైద్య సేవలు పొందవచ్చు. ఉద్యోగి, పెన్షనర్‌తో పాటు వారిపై ఆధారపడే ఐదుగురు కుటుంబ సభ్యులకు కూడా ఆరోగ్యబీమా వర్తిస్తుంది. హెల్త్ ఇన్సూరెన్స్‌కు సంబంధించి ప్రతి ఏటా రూ. 6.78 కోట్ల ప్రీమియం జలమండలి చెల్లిస్తుంది. హెల్త్‌కార్డుల పంపిణీ కార్యక్రమంలో విద్యాశాఖ మంత్రి సబితాఇంద్రారెడ్డి, మున్సిపల్ శాఖ ప్రత్యేక కార్యదర్శి అర్వింద్‌కుమార్, జలమండలి ఎండి దానకిషోర్, ఎంప్లాయిస్ యూనియన్ ప్రెసిడెంట్ రాంబాబు యాదవ్ పాల్గొన్నారు.

ఆరోగ్యబీమా వివరాలు

- జలమండలిలో శాశ్వత ఉద్యోగులుగా పనిచేస్తున్న 3609 మందికి, 894 మంది పెన్షన్‌దారులకు, 548 ఫ్యామిలీ పెన్షన్‌దారులకు హెల్త్‌కార్డులు మంజూరుతోపాటు ఉద్యోగితో పాటు వారిపై ఆధారపడే జీవిత భాగస్వామి, ఇద్దరు పిల్లలు (25ఏళ్లలోపు మగపిల్లలు, అవివాహితులైన ఆడపిల్లలు) ఇద్దరు తల్లిదండ్రులకు ఆరోగ్యబీమా వర్తిస్తుంది.
- పెన్షన్‌దారులతో పాటు వారి జీవితభాగస్వామి, వారిపై ఆధారపడే ఇద్దరికి ఆరోగ్య బీమా ఉంటుంది.
- అప్పుడే జన్మించిన ఉద్యోగుల పిల్లలకు కూడా బీమా వర్తిస్తుంది.
- రూ. 50వేల వరకు ప్రసూతి సంబంధిత ఖర్చులు కూడా పొందవచ్చు. అన్యువల్ చెకప్‌కు కూడా హెల్త్ ఇన్సూరెన్స్ వర్తిస్తుంది. అన్ని ఎమర్జెన్సీ వైద్య సేవలు, టెలీహెల్త్ సేవలకు కూడా బీమా సౌకర్యం ఉంటుంది.
- హెర్నియా, గర్భాశయ చికిత్స, దంత వైద్యం, పుట్టకతో వచ్చిన వ్యాధుల చికిత్స, కాలేయ సంబంధిత, ఈఎన్‌టీ వైద్య సేవలు, చర్మ వ్యాధులకు సంబంధించిన వైద్యానికి కూడా బీమా వర్తిస్తుంది.

రేవంత్ అడుగుతో అమరుల స్థూపం అపవిత్రం : టిఆర్‌ఎస్‌వి

మనతెలంగాణ/ హైదరాబాద్ : తెలంగాణ ఉద్యమంలో ఒక్కరోజు పాల్గొనని పిసిసి రేవంత్‌రెడ్డి రాకతో అమరవీరుల స్తూపం అపవిత్రమైందని మాజీ డిప్యూటి మేయర్, కార్పొరేటర్ బాబా ఫసియుద్దీన్ అన్నారు. సోమవారం గన్‌పార్క్ వద్ద నున్న అమరవీరుల స్థూపాన్ని పాలు, గంగాజలంతో టిఆర్‌ఎస్ శ్రేణులు శుద్ధి చేశారు. పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డితో పాటు కాంగ్రెస్ నాయకులు అమరవీరుల స్థూపాన్ని అగౌరపర్చారని టిఆర్‌ఎస్‌వి నాయకులు మండిపడ్డారు. ఈ సందర్భంగా మాజీ డిప్యూటి మేయర్ బాబా ఫసియుద్దీన్, మాజీ కార్పొరేటర్ పరమేశ్వరిసింగ్, తుంగబాలు, మధుకర్‌యాదవ్, అనిల్‌గౌడ్, మేకల రవి, సుధీర్, శ్రీకాంత్‌గౌడ్, రాజులు పాల్గొని అమరవీరుల స్తూపాన్ని శుద్ధి చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రేవంత్‌రెడ్డికి అమరవీరుల స్తూపం వద్దకు వచ్చే అర్హత లేదన్నారు. ఆంధ్రాబాబుకు తొత్తుగా మారిన రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి కెసిఆర్, కేటిఆర్‌పై ఇష్టానుసారంగా మాట్లాడితే ఊరుకునేది లేదని హెచ్చరించారు. వైట్ ఛాలెంజ్‌ను ముందుగా చంద్రబాబు, లోకేష్, రాహుల్‌గాంధీ, కొండ విశ్వేశ్వర్‌రెడ్డితో చేయించాలన్నారు. ఎవరికి పనికి వచ్చేది ఈ ఛాలెంజ్.. సమాజానికి ఎలాంటి సందేశాన్ని ఇస్తున్నారని వారు మండిపడ్డారు. అమరవీరుల స్తూపం వద్ద డ్రగ్స్‌పై ఛాలెంజ్ చేయడం అమరవీరులను కించపర్చడమేన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆకాంక్ష కోసం.. స్వరాష్ట్రం కోసం అమరులైన వారి జ్ఞాపకం కోసం ఏర్పాటు చేసిన స్తూపం వద్ద రాజకీయ ఎత్తుగడకు, మీ రాజకీయ అవసరాలకు వేదిక చేసుకోవడం సిగ్గుచేటు అన్నారు. మీ దందాలు, మీ డ్రగ్స్ ఛాలెంజ్‌లు అమరవీరుల స్తూపం వద్ద కాకుండా ఎక్కడైన పెట్టుకోండి అన్నారు. అమరుల ఆత్మను క్షోభకు గురిచేయొద్దని హెచ్చరించారు.

హోం డెలివరీ చేయండి!

- రూ.50 నుంచి రూ.100లు అధికంగా చెల్లిస్తాం
- మద్యం ప్రియుల డిమాండ్
- ఐఎస్‌డబ్ల్యూఏఐ సర్వేలో వెల్లడి
- హైదరాబాద్, ఆదిలాబాద్, వరంగల్, నిజామాబాద్, కరీంనగర్, నల్లగొండలో సర్వే

మనతెలంగాణ/హైదరాబాద్ : కరోనా నేపథ్యంలో ఏ వస్తువు కొనాలన్నా ఆన్‌లైన్‌లో ఆర్డర్ చేయడానికి ప్రజలు మక్కువ చూపుతున్నారు. ఇంటి నుంచే వారికి నచ్చిన వస్తువును ఆర్డరివ్వడం అది ఇంటికే రావడం ప్రస్తుత పరిస్థితుల్లో సాధారణమయ్యింది. ప్రస్తుతం కరోనా నేపథ్యంలో సాధారణ వస్తువుల మాదిరిగానే మద్యాన్ని కూడా హోం డెలివరీ చేయాలన్న డిమాండ్ తాజాగా పెరుగుతోంది. కొవిడ్ నేపథ్యంలో ఇది మరింత జోరందుకుంది. దీనికి సంబంధించి ఇంటర్నేషనల్ స్పిరిట్ అండ్ వైన్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (ఐఎస్‌బబ్ల్యూఏఐ) ఇటీవల చేసిన సర్వేలో చాలామంది మద్యం ప్రియులు ఈ డిమాండ్‌కు జై కొట్టారు. ఇంటికి మద్యాన్ని డెలివరీ చేస్తే రూ.50 నుంచి రూ.100లు అధికంగా చెల్లిస్తామని వారు పేర్కొన్నారు. మద్యాన్ని హోం డెలివరి చేయడం వల్ల పారదర్శకత పెరుగుతుందని అధిక శాతం మంది తమ అభిప్రాయాలను వెల్లడించారు. రాష్ట్రంలోని హైదరాబాద్‌తో పాటు ఆదిలాబాద్, వరంగల్, నిజామాబాద్, కరీంనగర్, నల్లగొండ పట్టణాల్లో 7,500 మందితో మాట్లాడిన ఐఎస్‌బబ్ల్యూఏఐ సంస్థ పలువురి అభిప్రాయాలను సేకరించి ఆ సర్వేకు సంబంధించిన నివేదికను విడుదల చేసింది.

ఈ సర్వే ముఖ్యాంశాలు ఇలా...

అంశం	సానుకూల స్పందన (శాతం)
హోం డెలివరీ వల్ల మద్యం ధరల్లో పారదర్శకత	100
నాణ్యమైన మద్యం లభిస్తుంది	63
ప్రస్తుత ఈ కామర్స్ యాప్ల ద్వారానే హోండెలివరీ ఉండాలి	60
కల్తీని అరికట్టవచ్చు	37
సౌలభ్యం కోసమే హోం డెలివరీ	60
కొవిడ్ 19 నేపథ్యంలో భౌతికదూరం పాటించవచ్చు	40
డెలివరీపై రూ.50 నుంచి రూ.100 చార్జీ చెల్లించేందుకు సిద్ధం	50

ఇప్పటికే పలు రాష్ట్రాల్లో..

ఇప్పటికే మేఘాలయ, పంజాబ్, పుదుచ్చేరి, న్యూఢిల్లీ, అస్సాం, పశ్చిమబెంగాల్, మహారాష్ట్ర, ఒడిశాలలో మద్యాన్ని హోం డెలివరీ చేస్తున్నారు. మరికొన్ని రాష్ట్రాలు ఆ దిశగా అడుగులేస్తున్నాయి. మద్యం హోం డెలివరీపై ప్రజల అభిప్రాయాలు తెలుసుకొనేందుకు ఇంటర్నేషనల్ స్పిరిట్ అండ్ వైన్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (ఐఎస్డబ్ల్యూఏఐ) ఇటీవల 8 రాష్ట్రాల్లో సర్వే నిర్వహించింది. అందులో భాగంగా తెలంగాణలో కూడా ఈ సర్వే జరిపింది. దానికి సంబంధించిన నివేదికను 'కన్జ్యూమర్ పల్స్ ఆన్ హోం డెలివరీ ఆఫ్ లిక్కర్' పేరిట ఇటీవల విడుదల చేసింది.

అగ్రి ఇంజినీరింగ్ డిప్లొమాకు కౌన్సెలింగ్ ప్రారంభం

మనతెలంగాణ/హైదరాబాద్ : అగ్రి ఇంజనీరింగ్ డిప్లొమా కోర్సుల ప్రవేశాలకు సోమవారం నుంచి కౌన్సెలింగ్ ప్రక్రియ ప్రారంభమైంది.ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం అందిస్తున్న రెండేళ్ల వ్యవసాయ , మూడేళ్ల అగ్రి ఇంజనీరింగ్ డిప్లొమా కోర్సుల్లో ప్రవేశాలకు కౌన్సిలింగ్ కార్యక్రమాన్ని రిజిస్ట్రార్ డా.ఎస్ సుధీర్ కుమార్ ప్రారంభించారు. పాలిసెట్‌లో11 ర్యాంకు పొందిన శ్రీనివాస్, 61వ ర్యాంకు పొందిన ప్రియాంక పాలెం వ్యవసాయ పాలిటెక్నిక్‌లో ప్రవేశం పొందారు. అదేవిధంగా 111ర్యాంకు పొందిన లహరి సంగారెడ్డిలోని 3ఏళ్ల వ్యవసాయ ఇంజనీరింగ్‌లో ప్రవేశం పొందారు. ఆయా లభ్యర్థులకు రిజిస్ట్రార్ మనోజ్‌కుమార్, పాలిటెక్నిక్ డైరెక్టర్ డా.పద్మజ, పరీక్షల నియంత్రణ అధికారి డా.శ్రావణ్ కుమార్‌తో కలిసి ప్రవేశ పత్రాలను అభ్యర్థులకు అందజేసి కౌన్సిలింగ్‌ను లాంఛనంగా ప్రారంభించారు. కౌన్సిలింగ్ ప్రక్రియ ఈ నెల 25వరకూ కొనసాగనుందని అధికారులు తెలిపారు.

మహాధర్నాను విజయవంతం చేయాలి : చాడ

మన తెలంగాణ/హైదరాబాద్ : కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ జాతీయ స్థాయిలో 19 రాజకీయ పార్టీలు ఇచ్చిన పిలుపులో భాగంగా 22న హైదరాబాద్ ఇందిరా పార్కు వద్ద జరుగు మహాధర్నాను విజయవంతం చేయాలని, ఇందులో సిపిఐ జాతీయ కార్యదర్శి కె.నారాయణ పాల్గొంటారని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి చాడ వెంకటరెడ్డి అన్నారు. ఇందుకు గాను భారీ ఎత్తున జన సమీకరణ చేపట్టాలన్నారు. అదే విధంగా జాతీయ స్థాయిలో రైతు సంఘాల సమన్వయ సమితి ఇచ్చిన భారత్ బంద్‌ను జయప్రదం చేసేందుకు అన్ని పట్టణాలలో బంద్ జయప్రదం చేయాలని, నగరాల చుట్టూ ఉన్న రహదారులను దిగ్బంధం చేయాలని, సెప్టెంబర్ 30న కలెక్టర్ కార్యాలయాల ముందు నిరసన ధర్నాలు చేపట్టి డిమాండ్స్‌పై మోమోరాండాలు ఇవ్వాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. పంటలను ధ్వంసం చేస్తూ పోడు సాగుదార్లను భయోత్పాతానికి గురిచేస్తున్న రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ సపోడు సమస్య ఉన్న అన్ని ఏరియాలలో అక్టోబర్ 5వ తేదీన రహదారుల దిగ్బంధనం చేయాలని పిలుపునిచ్చారు.

రేవంత్‌కు బుద్ది చెబుతాం

గువ్వల బాలరాజ్

మనతెలంగాణ/ హైదరాబాద్: మచ్చలేని నాయకుడు మంత్రి కెటిఆర్‌పై నిరాధారమైన ఆరోపణలు చేసిన పిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డికి తగిన బుద్ధి చెబుతామని ప్రభుత్వ విప్ గువ్వల బాలరాజ్ అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ మంత్రులపై అనుచిత వ్యాఖ్యలు, నిరాధారమైన ఆరోపణలు చేస్తూ వార్తల్లో నిలిచేందుకు రేవంత్‌రెడ్డి చేసే కుటిల రాజకీయాలను తిప్పికొడుతామన్నారు. కెటిఆర్‌పై దురుద్దేశపూర్వకంగా రేవంత్ చేసిన వ్యాఖ్యలపై న్యాయస్థానాన్ని తమ పార్టీ లీగల్ సెల్ ప్రతినిధులు ఆశ్రయించారని వెల్లడించారు. కోర్టుకు అవసరమైన పత్రాలను అందజేస్తామన్నారు. తమ నాయకులపై తప్పుడు ఆరోపణలు చేసే వారిపై పరువు నష్టంతో పాటు తగు పరిహారం చెల్లించేలా .. క్రిమినల్ చర్యలు కోరుతూ న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామన్నారు. రేవంత్‌రెడ్డికి జైలులో గడిపిన అనుభవం ఉందని.. తిరిగి మరోసారి జైలు ఖాయమన్నారు. కెటిఆర్ స్థాయి లేని నాయకులు మాట్లాడడం సిగ్గుచేటు అన్నారు. రేవంత్ తగిన మూల్యం చెల్లించుకుంటారని వెల్లడించారు.

ప్రాజెక్టుల నిర్వహణకు వనరులు సమకూర్చండి

తెలుగు రాష్ట్రాలను కోరిన గోదావరి బోర్డు ఉపసంఘం

మనతెలంగాణ/హైదరాబాద్ : గెజిట్ నోటిఫికేషన్ అమలుకు అవసరమైన అన్ని రకాల వనరులను గోదావరి నదీ యాజమాన్య బోర్డుకు సమకూర్చాలని బోర్డు ఉపసంఘం తెలుగు రాష్ట్రాలను కోరింది. సోమవారం నాడు జలసౌధలో గోదావరి నదీ యాజమాన్య బోర్డు ఉపసఘం సమావేశం జరిగింది. బోర్డు సభ్యకార్యదర్శి బి.పి. పాండే అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన నీటిపారుదల శాఖల అధికారులు, రెండు రాష్ట్రాల జన్కో సంస్థల అధికారులు హాజరయ్యారు.ఉపసంఘం సమావేశంలో ప్రధానంగా వచ్చేనెల్లో అమల్లోకి రానున్న గెజిట్ నోటిఫికేషన్‌పైనే చర్చజరిగింది. గోదావరి నదీ పరిహాకంగా తెలంగాణ , ఆంధప్రదేశ్ రాష్ట్రాల పరిధిలో ఉన్న ప్రాజెక్టుల నిర్వహణ,రెండు రాష్ట్రాలకు వాటాలమేరకు నీటి పంపిణీ ,ప్రాజెక్టుల భద్రత తదితర అంశాలకు సంబంధించి అవసరమైన సిబ్బందిని త్వరిత గతిన బోర్డుకు సమకూర్చాలని బోర్డు సభ్యకార్యదర్శి బిపి పాండే రెండు రాష్ట్రాల అధికారులను కోరారు. బోర్డు నిర్వహణకు అవసరమైన నిధులు కూడా అందచేసి బోర్డుకార్యక్రమాలు సజావుగా సాగేందుకు రెండు రాష్ట్రాల నుంచి సహకారం అందించాలని సూచించారు. అనుమతి లేని ప్రాజెక్టులకు గెజిట్ నోటిఫికేషన్‌లో పేర్కొన్న గడువు మేరకు అనుమతులు పొందాలని సూచించారు. అంతే కాకుండా పలు ప్రాజెక్టుల డిపిఆర్‌లు కూడా అందచేసి సహకరించాలని గుర్తు చేశారు. గెజిట్ నోటిఫికేషన్‌లోని అంశాలను మరో మారు సమావేశంలో ప్రస్తావించారు. ఈ సమావేశంలో గోదావరి నదీయాజమాన్య బోర్డు సభ్యులతో పాటు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలనుంచి అంతర్ రాష్ట్ర వ్యవహారాల చీఫ్ ఇంజనీర్లు, రెండు రాష్ట్రాల జన్కో సంస్థలనుంచి ఒక్కో అధికారి పాల్గొన్నారు.